Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 236

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 27 జనవరి 2024


## ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చు

● మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, ఎం ఎల్ ఏ - మద్దాలి గిరిధర్, మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ









**గుంటూరు,కలంకౌంటర్ :** ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చని, అది మన చేతుల్లోనే ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు టీజీ వెంకటేష్ ఆర్యవైశ్యులకు విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా ఏటుకూరు రోడ్డులోని వివాహ కన్వెన్షన్ హాలు నందు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది ఆర్యవైశ్యుల నడుమ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో టీజీ వెంకటేష్,దేవకి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, జయంతి వెంకటేశ్వర్లు,అంబికా కృష్ణ, కార్యవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా

- 3, 4 లో













## భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకత : ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

● ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు. ● గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి వైయస్.భారతి



**విజయవాడ,కలంకౌంటర్ :** భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకతని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సాయుధ దళాల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులకు స్మరించుకున్నారు. ప్రజల సహకారంతో సమస్యలు అధిగమించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని.. కుల, మత రాజకీయ వివక్ష లేకుండా పథకాలు అందిస్తున్నామని చెప్పారు. గ్రామ స్వరాజ్యం దిశగా సంస్కరణలు అమలు చేశామని వివరించారు. కార్యక్రమంలో సీఎం జగన్ దంపతులు పాల్గొన్నారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అలరించిన అలంకృత శకటాలు..** రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 12 అలంకృత శకటాలు తమ తమ శాఖల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించాయి. ఉత్తమ శకటాల ఎంపికై సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, ఆంధ్ర లయోలా కళాశాల అధ్యాపకులు డాక్టర్ మొవ్వ శ్రీనివాస్ రెడ్డి, పురపాలక శాఖ విశ్రాంత డిఈ జెట్టి రామకృష్ణ మోహనరావు లు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. ఇక విద్యాశాఖ, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, గ్రామ వార్డు సచివాలయాల శాఖ ల శకటాలకు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు లభించాయి. రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఆయా శాఖల మంత్రులు ఉన్నతాధికారులను అభినందిస్తూ అవార్డులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డిజిపి కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా తాతా, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి విజయ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలో అడిషనల్ డైరెక్టర్ ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పోతుల కిరణ్ కుమార్, టి కస్తూరి భాయ్, సూపరిండెంట్ బి గోవింద నాయక్, డిడి తిమ్మప్ప ఇతర అధికారులు వారి సిబ్బంది వేడుకలను పర్యవేక్షించారు.

## చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన వీరశివారెడ్డి, కొలికపూడి



**అమరావతి,కలంకౌంటర్ :** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. కడప జిల్లా కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షులు కొలికపూడి శ్రీనివాసరావు, ఆదోనికి చెందిన ఎసి శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం పార్టీలో చేరారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు...తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు తాము పనిచేస్తామని వారు తెలిపారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన ఈ ఎన్నికల్లో అన్ని వర్గాలు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాల్సిన అవసరం ఉందని పార్టీలో చేరిన నేతలు చెప్పారు. రాష్ట్రం కోసం, యువత భవిష్యత్ కోసం రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపించేందుకు పనిచేస్తామని ఈ సందర్భంగా నేతలు ప్రకటించారు. ప్రజా వ్యతిరేక వైసీపీ ప్రభుత్వాన్ని దించేందుకు కలిసి వచ్చిన నేతలను చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## వైసీపీ రెబల్ ఎమ్మెల్యేల వినతిని తిరస్కరించిన స్పీకర్



**అమరావతి,కలంకౌంటర్ :** అనర్హత పిటిషన్లపై సమాధానం ఇవ్వడానికి 30 రోజుల సమయం కావాలన్న వైసీపీ రెబల్ ఎమ్మెల్యేల వినతిని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం తిరస్కరించారు. ఈనెల 29న విచారణకు రావాలని ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి నోటీసులు ఇచ్చారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం రిప్లై ఇవ్వడానికి 30 నుంచి 60 రోజుల సమయం ఇవ్వాల్సి ఉంటుందని ఇప్పటికే స్పీకర్‌కు నలుగురు ఎమ్మెల్యేలు లేఖ రాశారు. నోటీసుతో పాటు పంపిన పేపర్, వీడియో క్లిప్పింగ్‌లు అసలైనవో మార్ఫింగ్ చేసినవో నిర్ధరించుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. 30 రోజుల సమయం కుదరదని స్పీకర్ స్పష్టం చేశారు. నోటీసులతో పాటు పేపర్, వీడియో క్లిప్పింగ్‌లను ఎమ్మెల్యేల వాట్సాప్‌కు పంపామని స్పీకర్ కార్యాలయం తెలిపింది.

## ఉత్తమ సేవకు పురస్కారం ఉత్తమ అధికారిగా యం.వి.యస్.సత్యనారాయణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన నూజివీడు డివిజినల్ పంచాయతీ అధికారి కార్యాలయపు పరిపాలనాధికారి యం.వి.యస్.సత్యనారాయణ కు పంచాయతీ రాజ్ విభాగం నుంచి ఉత్తమ అధికారిగా కలక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీద పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో పురష్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా యం.వి.యస్.సత్యనారాయణ ను పలువురు అభినందించారు.

## గుడివాడ టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుడివాడ,కలంకౌంటర్ :** మందపాడు పార్కు వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన రాము, జాతీయ పతాకాన్ని ఎగురవేసిన రావి వెంకటేశ్వరరావు. జోహార్ బిఆర్ అంబేద్కర్, భారత్ మాతాకీ జై అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసిన టిడిపి,జనసేన పార్టీల శ్రేణులు. నియోజకవర్గ ప్రజానీకానికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వెనిగండ్ల రాము.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** మండలంలోని కొండికందుకూరు గ్రామంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసచివాలయం, మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల నందు కొండికందుకూరు గ్రామ సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అమలుపరచిన రోజున "గణతంత్ర దినోత్సవం" వేడుకలు నిర్వహించుకుంటున్నామని వివరించారు. ఎందరో మేధావుల కృషి ఫలితంగా ప్రపంచంలోనే మనదేశంలో అతిపెద్ద రాజ్యాంగం రూపొందించుకున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, గ్రామ సచివాలయ కార్యదర్శి రాంబాబు, ఏఎన్ఎం సుమాంజలి, సచివాలయం సిబ్బంది ,వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి



**కందుకూరు,కలంకౌంటర్ :** భారత దేశ 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడలిలో ఎఎడీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని రాజ్యాంగం అమలులోకి 75 సంవత్సరాల క్రితం ప్రవేశిక ప్రకారం లౌకిక సామాజిక సౌబాతృత్వం ప్రజాస్వామ్య గణతంత్ర దేశం గా ప్రజలకు ప్రమాణం చేసింది ఆ లిఖిత రాజ్యాంగము విలువలను కాపాడుకోవడమే దేశ ప్రజలపై ప్రజాస్వామ్య గణతంత్ర ప్రభుత్వం పై వున్నది అని వక్తలు ఉద్ఘాటించారు. ముందుగా భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈకార్యక్రమం లో దమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపాసకులు గాండ్లహరిప్రసాద్, ఎఎడీ మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్ ,ఎఎడీ వైస్ ప్రెసిడెంట్ చనమాల కోటేశ్వరరావు అంబేద్కరిస్ట్ లు గేరా జయపాల్, దేవరపల్లి శరత్ ,చనమాల వాసు, గేరా పవన్ ,బంటి ,ప్రజా గాయకుడు పొనుగోటి ప్రభాకర్ స్కందపురి పెయింటింగ్ అసోసియేషన్ సభ్యులు జమ్మలమడుగు రవి కుమార్, కంకణాల బ్రహ్మయ్య తదితరులు హాజరయ్యారు.

# యర్నగూడెంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన హొంమంత్రి తానేటి వనిత





**యర్నగూడెం,కలంకౌంటర్ :** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు గోపాలపురం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. దేవరపల్లి మండలం యర్నగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జాతీయ జెండాను రాష్ట్ర హొం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆవిష్కరించారు. పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు జాతీయ గీతా పాలన చేశారు. ఈ సందర్భంగా భారతదేశ ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ.. విద్యార్థులకు హొంమంత్రి గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు. ఈ సందర్భంగా హొంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... స్వేచ్ఛాయుత భారతదేశంలో పిల్లలందరూ చదువుపై దృష్టి పెట్టి భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థులకు ఉన్న స్వేచ్ఛ, స్వతంత్రాలకు అనుగుణంగా వాళ్ల మానసిక ధైర్యం, సృజనాత్మకత స్థాయిని బట్టి వారి చదువులు సాగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యానికి ముందు మన దేశం బ్రిటిష్ వాళ్ల చేతుల్లో బానిసత్వంగా ఉండేదన్నారు. మన దేశానికి స్వాతంత్రం రాకపోయి ఉంటే పరిస్థితులు ఎలా ఉండేవో ఒకసారి విద్యార్థులు ఆలోచన చేయాలన్నారు. 1947 ఆగస్ట్ 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి.. భారత రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలుల్లోకి వచ్చి పూర్తి గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందన్నారు. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు.

# మచిలీపట్నంలో శుభాకాంక్షలు అభినందనలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సాహితిమిత్రులు హర్షం.. భారతదేశంలో రెండవ అత్యున్నత గౌరవ పురస్కారం పద్మ విభూషణ్ అవార్డులు అందుకోబోతున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు మరియు మెగాస్టార్ చిరంజీవికి మచిలీపట్నం సాహితీ మిత్రులు తరఫున సంఘ అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ శుక్రవారం మచిలీపట్నంలో శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. క్షేత్రస్థాయి నుండి జీవితాన్ని ప్రారంభించి ఢిల్లీ స్థాయి వరకు వివిధ హోదాల్లో దేశానికి ప్రజలకు అండగా ఉన్న వెంకయ్య నాయుడు మరియు మధ్యతరగతి కుటుంబంలో జన్మించి వేలదిమందికి అండగా ఉండి కేంద్రమంత్రి వరకు ఎదిగిన చిరంజీవి గారికి పద్మ విభూషణ అవార్డులు ఇవ్వటం ఎంతైనా సమంజసం అని బాలాజీ అన్నారు. ప్రకటించిన ఐదు పద్మ విభూషణ అవార్డులలో రెండు అవార్డులు తెలుగు వారికి రావటం గర్వకారణం అని బాలాజీ అన్నారు.రాజకీయ రంగంలో సేవలు చేసిన వారికి సినిరంగంలో సేవను అందించిన వారిని గుర్తించడం గౌరవించడం అవార్డుకే గౌరవం అని బాలాజీ అన్నారు.మచిలీపట్నం ఆడపడుచు లేడి యంప్తుల్ విద్యాసంస్థల్లో చదువుకున్న ప్రముఖ హరికథా పితామహురాలు దాలిపర్తి ఉమామహేశ్వరికి పద్మశ్రీ అవార్డు ఇవ్వటం పట్ల కూడా సాహితి మిత్రులు తరఫున హర్షంవ్యక్తం చేశారు.కళాకారులను గుర్తించడం ప్రోత్సహించడం శుభ పరిణామం అని బాలాజీ అన్నారు

# భారతదేశం సర్వసత్తాక, సౌమ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పురపాలక సంఘం లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం లో శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. జెండా ఆవిష్కరించి, మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు శతాబ్దాలకు పైగా బ్రిటీష్‌వారి చెరలో మగ్గిన మనకు ఎందరో మహానుభావుల త్యాగఫలంతో ఆగస్టు 15,1947న స్వాతంత్ర్యం సిద్ధించింది అని అన్నారు. బ్రిటీషు వారు అందించిన చట్టంను పక్కనపెట్టి సొంతంగా భారత్‌కు ప్రత్యేక రాజ్యాంగం తీసుకొచ్చారు. అదే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం. స్వేచ్ఛను సాధించిన భారతావని స్వీయ నిర్ణయాలకు సిద్ధం చేసుకున్న రాజ్యాంగాన్ని అమలుచేసి సర్వసత్తాక, సార్వభౌమ రాజ్యంగా మారిన రోజే ఈ గణతంత్ర దినోత్సవం భారతదేశం సర్వసత్తాక, సౌమ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు జనవరి 26,1950. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ,సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. ప్రతి పౌరుడూ తన హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు దేశాభివృద్ధికి పాటుపడాలని కోరుకుంటూ...రాష్ట్ర ప్రజలందరికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే వేడుకల్లో టీజీ తో కలిసి పాల్గొన్న దేవకి





**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు పట్టణంలో తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమ సుందరం కళాశాలలో రిపబ్లిక్ డే వేడుకలు కళాశాల కరస్పాండెంట్ బ్రహ్మం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ రిపబ్లిక్ వేడుక కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కళాశాల ఎన్సిసి వారు ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలంగా మనకు స్వాతంత్రం లభించిందని అన్నారు.దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున టీజీ వెంకటేష్ తో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. మనం రచించుకున్న రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజు, అటువంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కళ్ళు గౌరవించాలని అన్నారు. అంతకుముందు ఐటిసి హొటల్లో టీజీని దేవిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు, అవోపా ప్రెసిడెంట్ రాంబాబు, ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు కొప్పురావురు రజని, త్రిపురమల్లు వాణి వెంకట్, శాలిని సురేష్, సిటీ కేబుల్ మహేష్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు.అనంతరం పట్టణంలోని పెద్దబజారులోగల శ్రీ పొట్టిశ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, వారిని స్మరించుకుంటూ.. వారు చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర గోచిపాతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, షేక్ సలాం, ఘట్టమనేని వెంకటేశ్వర్లు, పాకల మాల్యాద్రి, వడ్లమూడి చెంచునారాయణ, వలేటి వెంకటేశ్వర్లు, భాస్కర్, సుధాకర్, యత్రా ముసలయ్య, నవులూరి మాలకొండయ్య, జియావుద్దీన్, ముప్పవరపు వేణు, గుమ్మ శివ, మచ్చ మనోహర్, షేక్ కరీముల్లా, భాస్కరుని సుధాకర్, ముచ్చు లక్ష్మీరాజ్యం, ద్రాక్షాయని, మల్లవరపు సీత, మురారిశెట్టి వెంకటసుబ్బయ్య, కొత్త వెంకటేశ్వర్లు, మోదడుగు వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి రాజా, కోట కిషోర్ బాబు, సుబ్బరాయుడు, ఉమామహేశ్వరరావు కంకణాల వెంకటేశ్వర్లు, కనుమర్లపూడి అవినాష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరు వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవవేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్ మరియు వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో జనార్ధన కాలనీలోని ప్రాథమిక పాఠశాల లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జెండా వందనం లో పాల్గొని, మనకు స్వాతంత్ర్యం రావటానికి కృషి చేసిన ఎంతోమంది స్వాతంత్ర్య యోధులను స్మరించుకొని గణతంత్ర దినోత్సవం గురించి స్కూల్ పిల్లలకు తెలియజేశారు. అనంతరము పిల్లలకు అల్పాహారము ,పెన్నులు , పెన్సిళ్లను అందజేశారు. కార్యక్రమంలో లివాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీదెళ్ల కృష్ణ, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరరీ పేరూరి లలిత,ఆర్.సి. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు మరియు గుర్రం అల్లూరయ్య ,కోట వెంకట నరసింహం, స్కూలు ప్రధానోపాధ్యాయురాలు,మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేదలకు ఆహారం పంపిణీ



**కందుకూరు,కలంకౌంటర్ :** మానవ సేవే మాధవ సేవే అంటూ నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా పయనిస్తూ శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుని సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే పేదలకు, యాచకులకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. కందుకూరు పట్టణం కోవూరు రోడ్ లోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల ఆశ్రమంలోని పిల్లలకు నూతన వస్త్రములు అల్పాహారము పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు( ఎల్ ఐ సి ఏజెంట్ ) సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ల కృష్ణ, (మణికంఠ గార్మెంట్స్) మామిడి వెంకటనారాయణ, మద్దాలి బాబు, మాలకొండయ్య పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ అనివేటీ మండపం నిర్మాణం కొరకు విరాళం



**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం లోని అనివేటి మండపం నిర్మాణం కొరకు కందుకూరు పట్టణం తానికొండ వారి పాలెం కు చెందిన తానికొండ జాలయ్య, ధర్మపత్ని సబ్బరత్నమ్మ గార్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు కి రూ6250/- నగదు రూపంలో అందజేశారు.

## పేర్నమిట్ట సాయి ఉత్తమ ప్రతిభ పురస్కారం





**కందుకూరు,కలంకౌంటర్ :** 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఒంగోలు పోలీస్ గ్రౌండ్స్ నందు పంచాయతీరాజ్ విభాగం గాను, డి పి ఆర్ సి టీమ్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేర్నమిట్ట సాయికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ ఎంప్లాయిగా ప్రతిభ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, డి పి ఆర్ సి సిబ్బంది సాయి ని అభినందించారు. ఈ పురస్కారం లభించడం తన బాధ్యతను ఇంకా పెంచిందని సాయి అన్నారు. పేర్నమిట్ట సాయి వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చు

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, ఎం ఎల్ ఏ - మద్దాలి గిరిధర్, మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ

























(మొదటి పేజీ తరువాయి)

కన్వెన్షన్ హాల్ వరకు తరలివచ్చారు. భారీ గజమాలతో వారికి గుంటూరు ఆర్యవైశ్యులు స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉంటే మనము ఏదైనా సాధించుకొనవచ్చును అని ఆయన విజ్ఞప్తి చేశారు. రోశయ్య ఉన్నప్పుడు గతంలో ఎప్పుడూ ఒక పద్ధతి ప్రకారం ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు జరిగాయని అన్నారు. కానీ గత రెండు పర్యాయాలుగా అలా జరగకుండా వారికై వారు అధ్యక్షులుగా ప్రకటించుకుని నాలుగు సంవత్సరాలు ఎటువంటి అభివృద్ధి జరగకుండా కాలం గడిపారని అన్నారు. ఇప్పుడు అలా కాకుండా ఆర్యవైశ్యుల రాజ్యాంగం ప్రకారం చిన్ని రామ సత్యనారాయణ ను అధ్యక్షులుగా ఎన్నుకున్నామని తెలిపారు. ఏ ఆర్యవైశ్యులకు ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని టి జీ భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ అంతటి వైయస్సార్సీపి ప్రభంజనంలో కూడా తాను ఎమ్మెల్యేగా విజయం సాధించానంటే ఐక్యతే కారణం అన్నారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన చిన్ని రామ సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య పెద్దల సహాయ సహకారంతో ఆర్యవైశ్య మహాసభ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. తమ కార్యవర్గం మీద అభిమానంతో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్క ఆర్యవైశ్యునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టీజీ వెంకటేష్ ని, ముఖ్య అతిధులను, నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గున్నయ్య శెట్టి, నాగబాబు, పెనుగొండ సుబ్బ రాయుడు, గౌరవాధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు,కనకరాజు, అంబికా రాజా,పోతుల సురేష్, క్రేన్ వక్కపొడి అధినేత కాంతారావు,కోట సత్యం, తిరివీధి ప్రకాశం,ప్రధాన కార్యదర్శి శేగు షణ్ముఖం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు,కోశాధికారి నుదురుమాటి శ్రీనివాస్,చీఫ్ ఆర్గనైజర్ కోట గురుబ్రహ్మం,యువజన సంఘం అధ్య క్షుడు దుంపగుంట్ల శబరి వరప్రసాద్, పల్నాడు జిల్లా అధ్యక్షులు సుబ్బు, ఉపాధ్య క్షులు, కార్యవర్గ సభ్యులు,ఈ సీ నంబర్లు, తదితరు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.
































రాష్ట్ర ప్రముఖులకు సన్మానం చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ రవికుమార్, ప్రకాశం జిల్లా ఇంచార్జి చెక్కా కేశవరావు.

–గుంటూరు,కలంకౌంటర్ :



# అతిరద మహారధుల చేతుల్లో కలం కౌంటర్ దినపత్రిక

## ● పత్రిక కు వేలాది మంది ఆర్యవైశ్యుల నుంచి ప్రశంసలు ● క్యాలెండర్ ఆవిష్కరణ ● జిల్లాల వారీ పత్రిక ఆవిష్కరణ ● రవికుమార్ కు శుభాకాంక్షలు వెల్లువ













**గుంటూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహొూత్సవం జరిగిన వివాహ కన్వెన్షన్ లో అతిరద మహారధులు, అన్ని జిల్లా ల ఆర్యవైశ్య సంఘాల నాయకులు కలం కౌంటర్ దినపత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరణ అంగరంగ వైభవం గా జరిగింది.. ప్రమాణ స్వీకారానికి వచ్చిన వేలాది మంది ఆర్యవైశ్యులు చేతుల్లో కలం కౌంటర్ దినపత్రిక కళకళలాడింది. జిల్లాల వారీ ఆర్యవైశ్య నాయకులు పత్రికను ఆవిష్కరించారు.కలం కౌంటర్ దినపత్రిక క్యాలెండర్ మాజీ రాజ్యసభ సభ్యులు టి జీ వెంకటేష్, ఎం ఎల్ ఏ మద్దాలి గిరి,మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, మహాసభ మాజీ అధ్యక్షుడు జీ వి గున్నయ్య శెట్టి, పెనుగొండ సుబ్బారాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మెంటా బ్రహ్మం గుప్తా, కొండా శంకర్, పడుచూరి వెంకటేశ్వర్లు,తూనుగుంట్ల శ్రీనివాసరావు తదితరులు ఆవిష్కరించారు.రాష్ట్ర, జిల్లా ల నాయకులు కలం కౌంటర్ దినపత్రిక నిర్వహణ తీరు అభినందించారు.











గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోపిదేవి మండలంలో శాంతిభద్రతలను కాపాడటంలో విజయం సాధించినందుకు జిల్లా కలెక్టర్,ఎస్పీ జాషువా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మోపిదేవి ఎసై సత్యనారాయణ..

–మోపిదేవి,కలంకౌంటర్ :



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగే గుంటూరు కు బయలు దేరిన నగర వైశ్య ప్రముఖులు.

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com